ప్రజాశక్తి
సోమవారం 24 జూన్ 2024
5
శ్రీ సత్యసాయి





సిపిఎం జిల్లా నాయకులు ముస్కిన్ మృతదేహం వద్ద సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకుల నివాళి

'కార్పొరేట్' దోపిడీ

- పెరిగిన ఫీజులు, పుస్తకాల ధరలు
- వామ్మో అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- కరెంట్ బిల్లుల షాక్, పెరిగిన నిత్యావసరాల ధరలు
- పేదలపై రూ.లక్షల్లో భారం



కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లు దోపిడీకి తెరలేపాయి. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఖర్చుల గుబులు నెలకొంది. జూన్ నెల వచ్చిందంటేనే పేద, మధ్యతరగతి కుటుంబాలు భయపడిపోతున్నాయి. స్కూళ్ల ప్రారంభం నేపథ్యంలో ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు ఇతర విద్యా సామగ్రి కొనుగోళ్లతో తల్లిదండ్రులకు చుక్కలు కనపడతాయి. నియంత్రణ అనేది లేకపోవడంతో ఈసారి స్పెషల్ ఎఫెక్ట్ అన్నట్లు ఫీజుల భారం రెట్టింపైంది. దీంతో పాటు నిత్యావసర ధరల పెరుగుదల, ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలతో ప్రజలకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. ఒక్కో కుటుంబానికి ఈ నెలలో సుమారు లక్ష రూపాయలకు పైనే ఖర్చు వచ్చిపడటంతో, చాలీచాలని వేతనాలతో, పైసాపైసా కూడబెట్టుకునే సామాన్యులు ఈనెలగడిచేదెలా అంటూ ఆందోళన చెందుతున్నారు.

ప్రజాశక్తి-హిందూపురం

ఇప్పటికే పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు దోపిడీ పర్వానికి తెరతీశాయి. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ ధరలనూ పెంచి తమ గల్లా పెట్టెను నింపుకుంటున్నాయి. పుస్తకాలు, యూనిఫాం విక్రయించకూడదని నిబంధనలు చెప్తున్నా బేఖాతరు చేస్తున్నాయి. ఫీజుల వసూళ్లపై నియంత్రణ లేకపోవడంతో ప్రయివేటు యాజమాన్యాలు అడ్డగోలుగా దోపిడీ సాగిస్తున్నాయి. ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్ల వసూలు చేస్తున్న ఫీజులు, ఇతర ఖర్చులు భారీగా ఉండడంతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు నలిగిపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 3,053 ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు దాదాపు 1995, ప్రాథమికోన్నత పాఠశాలలు 469, ఉన్నత పాఠశాలలు 589 ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ పాఠశాలలు 2,655 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలు 1916, ప్రాథమికోన్నత 332, ఉన్నత పాఠశాలలు 407 ఉన్నాయి. జిల్లాలో గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలలు దాదాపు 450కు పైగా ఉన్నాయి. వీటితో పాటు ప్రయివేటు, అన్‌ఎయిడెడ్, సిబిఎస్ఇ సిలబస్‌తో నడుస్తున్న ప్రయివేటు, అన్ ఎయిడెడ్ 15 ఉన్నాయి. జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో కలిపి దాదాపు 3,90,859 విద్యార్థులు చదువుతున్నారు.

భారీగా డొనేషన్లు

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రులను ఆకట్టుకునేందుకు వివిధ మార్గాలను ఎంచుకుంటున్నాయి. ఆకర్షణీయంగా కరపత్రాలు పంచుతూ టోక్నో...ఈ టెక్నోల పేరుతో క్యాంపెయన్ ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలనే ఆలోచనలో పడ్డారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారు దగ్గరి పట్టణాల్లోని స్కూళ్లను ఎంచుకునే ప్రయత్నంలో నిమగ్నం కాగా, అక్కడ డొనేషన్లు, ఫీజుల మోత విని భయపడుతున్నారు. యూకేజీ, ఎల్‌కేజీ స్థాయిలోనే వేలాది రూపాయల ఫీజులతో పాటు అధిక మొత్తంలో డోనేషన్లు చెబుతుండటంతో దిక్కుతోచని స్థితి నెలకొంది.

పెన్సిల్ నుంచి పుస్తకాల వరకు మోతే

పాఠశాలలు పున్నప్రారంభం అవుతున్నాయంటే విద్యార్థుల తల్లిదండ్రులకు గుర్తుచ్చేది ఫీజులు, పుస్తకాలే. ముఖ్యంగా స్కూలులో అడుగు పెట్టాలంటే పుస్తకాలు, నోట్‌బుక్సులతో పాటు, వాటిని భద్రపరుచుకునేందుకు బ్యాగులు, దానికి తోడు లంచ్ బాక్స్, పెన్ను, పెన్సిల్ ఇలా రకరకాల వస్తువులు కొనుగోలు తప్పనిసరి. గతంలో విద్యార్థులు కావాల్సిన పుస్తకాలు తమకిష్ట మొచ్చిన దుకాణంలో కొనుక్కునేవారు. అయితే ఇప్పుడు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల పంథా మారింది. పుస్తకాలు, బెల్టు, టై, యూనిఫాం అన్నీ వారు చదువుతున్న పాఠశాల్లోనే కొనాల్సిన పరిస్థితి. దీంతో పాఠశాలల యాజమాన్యాలు చెప్పిన ధర చెల్లించలేక తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. ఒకవైపు ఆర్థికభారం, మరోవైపు పిల్లాడి భవిష్యత్ కోసం మౌనంగానే ముందడుగు వేస్తున్నారు. అడ్మిషన్ నుంచి తరగతి గదిలో అడుగు పెట్టేంత వరకు తల్లిదండ్రులకు కంటిమీద కునుకు కరువైపోతోంది.

ప్రయివేటు విద్యాసంస్థలకు విద్యాశాఖ దాసోహం

ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ దాసోహమైంది. ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాల అమ్మకాలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాం. అయినప్పటికి విద్యాశాఖ అధికారులు పట్టించుకోవటం లేదు. వీరి వైఖరిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలు తెరవగానే ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు అడ్డగోలుగా ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నాయి. పుస్తకాలు, నోట్ బుక్స్‌ను అధిక ధరలకు అమ్ముతున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలలు, కళాశాలల్లో ఎటువంటి అమ్మకాలు చేపట్టకూడదు. అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి.

బాబావలి,
ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే చర్యలు

ప్రయివేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులపై విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఫలానా స్కూల్‌లో ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని లిఖితపూర్వకంగా రాసిస్తే చర్యలు చేపడతాం. ఫీజుల వివరాలకు సంబంధించి స్కూళ్లలో తప్పనిసరిగా బోర్డులు ప్రదర్శించాలి. పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫారాలు విక్రయించడం నిబంధనలకు విరుద్ధం.

రంగ స్వామి,
ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి



అధిక ఫీజుల వసూలుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు (ఫైల్ ఫోటో)

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముస్కిన్ హఠాన్మరణం

నివాళులు అర్పించిన సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్ ఆదివారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. వ్యక్తిగత పని నిమిత్తం ఉదయం అనంతపురం మర్కెట్‌యార్డు వద్దకు వచ్చిన సమయంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన మృతికి సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆదివారం సాయంత్రం సోములదొడ్డి గ్రామం వద్ద జరిగిన అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు.



సిపిఎం జిల్లా నాయకులు ముస్కిన్ (ఫైల్)

మూడు దశాబ్దాలుగా నమ్మిన సిద్ధాంతంకై కృషి

సోములదొడ్డి గ్రామంలో 1992లో జరిగిన వడ్డీ వ్యాపార వ్యతిరేక ఉద్యమంలో సిపిఎంకు ముస్కిన్ పరిచమయ్యారు. అప్పటి నుంచి ఆయన మృతి చెందే వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీలో పనిచేస్తూ వచ్చారు. అనేక ఒడిదుడుకులు, ప్రలోభాలు ఎదురైనా సిపిఎంకై పనిచేస్తూ నగర నాయకుడిగానూ, జిల్లా కమిటీ సభ్యుడిగా పనిచేశారు. అంతేకాకుండా ఆయన జిల్లా ఆవాజ్ ఉద్యమంలోనూ కీలకంగా పనిచేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగానూ, జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 2019లో జరిగిన ఎన్ఆర్‌సి, సిఎఎ వ్యతిరేక ఉద్యమంలోనూ ముస్కిన్ చురుగ్గా పనిచేశారు.

ముస్కిన్ మృతికి సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకుల సంతాపం

ముస్కిన్ మృతికి సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు సంతాపం తెలిపారు. వారి కటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, సత్యసాయి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎం.ఇంతియాజ్, ఆవాజ్ జిల్లా నాయకులు వలి తదితరులు సంతాపం తెలిపారు.అదే విధంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లప్ప, బాల రంగయ్య, శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్, రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, శ్రీరాములు, లింగమయ్య,ముస్లిం మైనార్టీ నాయకులు నదీమ్, మునాఫ్, రజాక్ ,డాక్టర్ వీరభద్రయ్య, ప్రసూన సిపిఎం నగర నాయకులు ప్రకాష్ మసూద్ వలీ, ముర్తుజా, ఇర్ఫాన్ , గౌస్, గోపాల్ ,ఎర్రిస్వామి, వెంకటనారాయణ ,రాజు, వెంకటేష్ ,జీవ, శివప్రసాద్ శీనా, గఫూరు పుష్పరాజు, ఓబులయ్య తదితరులు ముస్కిన్ మృతికి తమ సంతాపం వ్యక్తం చేశారు.

చివరి వరకు సిద్ధాంతానికి కట్టుబడిన మనిషి

తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు కట్టుబడి పనిచేసిన వ్యక్తి ముస్కిన్ . పార్టీ విధానాలను ముందుకు తీసుకెళ్లడంలో కృషి చేశారు. అదే విధంగా మైనార్టీ సమస్యలపైనా ఆవాజ్‌లో ఉంటూ పనిచేశారు. అనేక ప్రలోభాలు, ఒడుదుడుకులు ఎదురైనా పార్టీ వైపే ఆయన నిలబడ్డారు.

వి,రాంభూపాల్ ,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

అధైర్య పడొద్దు... 'స్థానిక' బలం మనదే...

ప్రతి పక్షంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాటాం చేద్దాం
నాయకులు, కార్యకర్తల సమావేశంలో వైసిపి నేత వేణురెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

నియోజక వర్గంలో గ్రామ స్థాయి నుంచి పురపాలక సంఘం వరకు స్థానిక సంస్థల్లో తమకే బలం ఉందని నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని వైసిపి నేత వేణు రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వార్డు కౌన్సిలర్లు, వివిధ వార్డుల ఇన్‌చార్జులతో పాటు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతు జగనన్న పాలనలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు మనందరిని ఆశీర్వదించి గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా ప్రతి నిధులందరు వారి వారి వార్డు, పంచాయతీల అభివృద్ధితో పాటు ప్రజలకు మంచి సేవలను అందించాలన్నారు. ప్రభుత్వం మారినప్పటికీ స్థానిక సంస్థల్లో మనకు బలంగా ఉందని, ఎన్నికైన ప్రజా ప్రతి నిధులను భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని నిస్వార్థంగా నిర్వర్తించాలన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులుగా పదవి పూర్తి అయ్యేంత వరకు ప్రజలకు మంచి చేయడానికి తప్ప ఎవ్వరికీ భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రజా ప్రతినిధులపై అధికార పార్టీ నేతలు ఎవ్వరైనా దాడులు చేసినా, ఇబ్బంది పెట్టినా కేంద్ర మానవ హక్కుల సంఘం, రాష్ట్ర మానవ హక్కుల సంఘం, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రతి పక్షంలో ఉండి ప్రతి ఒక్కరు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని దాడులకు దిగితే ఐక్యంగా ఎదురిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న వైసిపి నేత వేణురెడ్డి

సంపత్‌కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-హిందూపురం

ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి సంపత్ కుమార్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. హిందూపూర్ జోన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, కార్యదర్శి వేణు గోపాల్, కోశాధికారి రియాజ్ ఆదివారం ఆర్థికసాయం అందించారు. తొలుత సంపత్ ఫొటోకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పంపత్ తండ్రికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి తదితరులు పాల్గొన్నారు.

25లోపు పాఠశాలల్లో చేరండి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ గురుకులంలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం తరగతుల్లో ప్రవేశం కోసం సీట్లు సాధించిన విద్యార్థులు ఈ నెల 25 లోపు గురుకులంలోని ఆయా తరగతుల్లో చేరాలని గురుకులం ప్రిన్సిపల్ నాగమణి కోరారు. ఈ మేరకు ఆమె ఆదివారం మాట్లాడుతూ సీట్లు సాధించిన విద్యార్థులు చేరకపోతే ఆ తరువాతి మెరిట్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయించడం జరుగుతుందని చెప్పారు.

ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు

రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చేస్తున్నామనిరాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్, చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా పెనుకొండ నియోజకవర్గానికి వచ్చిన సవితకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆదివారం బెంగళూరు విమానాశ్రయం నుంచి రాష్ట్ర సరిహద్దు బాగేపల్లి టోల్‌గేట్ వద్ద తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. దాదాపు వెయ్యి వాహనాలతో పెనుకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 6 గంటల పాటు ర్యాలీ కొనసాగింది. అనంతరం పట్టణం సమీపంలో వైశాలి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. చేనేతకు పూర్వ వైభవం తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. కేంద్రంలో. రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేస్తానని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించే దస్త్రంపై తొలి సంతకం చేశానని చెప్పారు. వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 2014-19 లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు. జూలై ఒకటో తేదీన ఏడు వేల రూపాయలు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తామని వివరించారు.



భారీర్యాలీలో మంత్రి సవిత అభివాదం



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

నీటి విడుదలకు సన్నద్ధం

హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సీజన్ ప్రారంభమవుతున్నందున హెచ్ఎల్‌సి పరిధిలో నీటి నిర్వహణకు సన్నద్ధమవుతున్నాం.' అని తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ సూపరింటెండెంట్ ఇంజనీరు రాజశేఖర్ తెలిపారు. ప్రజాశక్తి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో నీటి నిర్వహణ అంశాలపై ఆయన మాట్లాడారు.



ప్రశ్న : తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు ఎప్పటి నుంచి నీరు వచ్చే అవకాశముంది ?

జవాబు : జూన్ ప్రారంభంలో మంచి వర్షాలు పడటంతో ఈసారి తొందరగానే డ్యామ్‌కు నీరొస్తుందని ఆశించాం. కాని తుంగభద్ర డ్యామ్ ఎగువ భాగంలో ఆశించినంత వర్షపాతం పడలేదు. దీంతో డ్యామ్‌లో ప్రస్తుతం ఐదు టిఎంసిల వరకే నీరుంది. ఇన్‌ఫ్లో కూడా రెండవ వారంలో నాలుగు వేల క్యూసెక్కులకుపైగా పెరిగింది. తరువాత అది క్రమంగా పడిపోయింది. దీంతో తుంగభద్ర ఎగువ భాగంలో మంచి వర్షాలొస్తే ఇన్‌ఫ్లో పెరిగి డ్యామ్‌కు త్వరగా నీరొస్తే ఎగువ ప్రధాన కాలువకు నీరు తీసుకునే వీలుంది. బహుశా వచ్చే నెల మూడవ వారంలో నీరు తీసుకునే అవకాశముందని అంచనా వేస్తున్నాం.

ప్ర : మొదటి తుంగభద్ర బోర్డు మీటింగులో ఎటువంటి నిర్ణయాలు చేశారు ?

జ : మొదటి మీటింగులో బోర్డు పరిధిలోని అందరూ కూర్చొని ప్రాథమిక అంచనాలను రూపొందించాం. దీని ప్రకారం ఈ ఏడాది ప్రధాన ఎగువ కాలువకు 26 టిఎంసిలు నీరు కేటాయిస్తూ నిర్ణయించడం జరిగింది. అయితే ఇది అంచనా మాత్రమే. రెండ బోర్డు మీటింగు సమయానికి నీటి కేటాయింపులపై నిర్దిష్టమైన స్పష్టత వచ్చే అవకాశముంటుంది. ఏది ఏమైనా ఈ ఏడాది వాతావరణం కాస్త అనుకూలంగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి.

ప్ర : గతేడాది జిల్లాకు ఎంత నీర్లు తీసుకోగలిగాం ?

జ : గతేడాది అటు కర్నాటక, ఇటు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ తీవ్రమైన వర్షాభావ పరిస్థితులున్నాయి. ఈ నేపథ్యంలో నీరు ఎగువ ప్రధాన కాలువకు 17 టిఎంసిల వరకే తీసుకోగలిగాం. ఉన్నంతలో తాగునీటికి ఇబ్బంది కలుగకుండా తగిన చర్యలు తీసుకోగలిగాం.

ప్ర : ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ లేక అధ్వాన్నంగా ఉంది. ఎక్కడికక్కడ గండ్లు పడుతున్నాయి. వీటి మరమ్మత్తులకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?



హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్

జ : ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ ప్రధాన కాలువకు మూడు చోట్ల గండ్లు పడి ఉన్నాయి. వీటి మరమ్మతులు కోటి రూపాయలతో చేపట్టాం. కొన్ని పనులు ప్రారంభమై ఉన్నాయి. ఇంకా పటిష్టత కోసం కూడా రూ.12 కోట్లతో ప్రతిపాదనలు పంపాము. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాక వాటిని చేపడతాం. ఎక్కడా ఇబ్బంది కలుకుండా నీటి నిర్వహణపై దృష్టి సారించాం.

చేనేత కార్మికులకు న్యాయం చేస్తాం

బిసి సంక్షేమ, చేనేత శాఖల మంత్రి సవితమ్మ

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల ప్రజానీకం ఎక్కువ మంది చేనేత పరిశ్రమపై ఆధారపడి ఉన్నారని, చేనేత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాననిరాష్ట్ర బిసి సంక్షేమ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు. తనకు ఘన స్వాగతం పలకడానికి తరలివచ్చిన అశేష జనసందోహాన్ని ఉద్దేశించి స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో మంత్రి మాట్లాడారు. మీ అందరి సహకారంతో రాక్షస పాలనకు స్వస్తి పలికామని, సిఎం చంద్రబాబు నాపై నమ్మకం ఉంచి మంత్రి పదవి ఇచ్చారని ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. కూటమి చెప్పిన హామీల్లో భాగంగా అవ్వ తాతలకు వచ్చె నెల రూ. 7వేలు పింఛనును ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.

జననీరాజనం

రాష్ట్ర బిసీ సంక్షేమ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సవితమ్మ తొలిసారి పెనుకొండ నియోజకవర్గం రాగా ఆదివారం మండల టిడిపి శ్రేణులు పెద్దఎత్తున ఆహ్వానం పలికారు. ముందుగా నల్లగొండరాయునిపల్లికి చెందిన టిడిపి నేత హరికృష్ణ ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్ల గ్రామం వద్ద పొట్టేళ్లను బలి ఇచ్చి రక్త తిలకం దిద్ది ఆహ్వానం పలికారు. అనంతరం సోమందేపల్లిలోని వాల్మీకి సర్కిల్‌లో జనం పెద్దఎత్తున హాజరై మంత్రికి పూలు, హారతులతో ఆహ్వానం పలికారు. మంత్రి వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ముందుకు సాగారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో యువ నాయకుడు సతీష్(లడ్డీ) సుమారు 200 కిలోల ఆపిల్ పండ్ల గజమాలతో ఆహ్వానం పలికారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పలు సర్కిళ్లలో పూలమాలలు, గజమాలలు వేసి ఆహ్వానం పలికారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో మంత్రి టిడిపి, జనసేన, బిజెపి జెండాలు చేతబూని ప్రజలకు అభివాదం చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, నీరుగంటి చంద్ర, మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, డివి ఆంజనేయులు, రంగేపల్లి సర్పంచి నరసింహులు, బోర్ గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెనుకొండ : మంత్రి సవితమ్మకు పూలబొకే అందజేస్తున్న పరిటాల శ్రీరామ్



సోమందేపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి సవితమ్మ

శ్రమకు తగ్గ ఫలితం దక్కింది : పరిటాల శ్రీరామ్

పెనుకొండ టౌన్ : అలుపెరగకుండా శ్రమించిన మంత్రి సవితమ్మకు తగిన గుర్తింపు లభించిందని ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. పరిటాల శ్రీరామ్ పెనుకొండలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. శ్రీరామ్ మాట్లాడుతూ మా ప్రాంతానికి చెందిన మహిళకు మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న కురుబలకు, అందులో మహిళకు సిఎం చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వడం హర్షనీయమన్నారు. బిసిల హక్కుల కోసం సవితమ్మ పాటుపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్మవరం ప్రాంతంలో చేనేతలు ఎక్కువగా ఉన్నారని, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని శ్రీరామ్ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. చేనేతలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మంత్రిని కలిసిన ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత శాఖల మంత్రి ఎస్.సవితమ్మను ఆదివారం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సవితమ్మ తొలిసారి పెనుకొండ పట్టణానికి రాగా రాత్రి పెనుకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వెయ్యి వాహనాలతో భారీ ర్యాలీ

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి నియోజకవర్గానికి వస్తున్న సవితమ్మకు తెలుగుతమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. సుమారు 1000 వాహనాలతో భారీ ర్యాలీగా రాష్ట్ర సరిహద్దు బాగేపల్లి టోల్ గేట్ వద్దకు వెళ్లి మంత్రికి స్వాగతం పలికారు. అడుగడుగునా జన నీరాజనం పలుకుతూ గజమాల వేసి అభిమానం చాటుకున్నారు. రాష్ట్ర సరిహద్దు నుంచి 12 గంటలకు ప్రారంభమైన ర్యాలీ సాయంత్రం 6 గంటలకు పెనుకొండకు చేరుకుంది. మార్గంలో కొడికొండ చెక్‌పోస్ట్, కోడూరు తోపు, పాలసముద్రం, పాపిరెడ్డిపల్లి, నల్గొండ్రాయనపల్లి, సోమందేపల్లిలో టిడిపి శ్రేణులు మంత్రిపై పూల వర్షం కురిపించి కేక్‌లు కోయించారు. పెనుకొండ వై జంక్షన్‌లో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన టిడిపి శ్రేణులు, మహిళలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. పెద్దఎత్తున టపాసులు పేల్చారు. మహిళలు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రొద్దం : మంత్రి సవితమ్మకు ఘన స్వాగతం పలికేందుకు టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో వందలాది వాహనాల్లో బెంగుళూరు ఎయిర్‌పోర్టు వద్దకు తరలి వెళ్లారు. మిగిలిన వారు బాగేపల్లి వద్ద నుంచి పెనుకొండ వరకూ చేపట్టిన ర్యాలీలో పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు. వెళ్లిన వారిలో మాజీ సర్పంచి అశ్వర్థనారాయణ, చంద్రమౌళి, హరీష్, చిన్నమంతూరు పవన్, టైలర్ ఆంజనేయులు, నరహరి, రాము, నాగేంద్ర, తదితరులు ఉన్నారు.



మంత్రి సవితమ్మకు స్వాగతం పలుకుతున్న గోరంట్ల నాయకులు

గోరంట్ల : రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సవితమ్మ ఆదివారం తొలిసారి పెనుకొండ నియోజకవర్గానికి రావడంతో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి బాగేపల్లి టోల్ గేట్ వద్ద పూలబొకేలతో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి సవితమ్మ విమానం లో విజయవాడ నుంచి బెంగళూరు ఎయిర్ పోర్టుకు వచ్చి ఎయిర్ పోర్ట్ నుంచి కారులో పెనుకొండకు రావడంతో మండల నాయకులు, కార్యకర్తలు వడిగేపల్లి, పాలసముద్రం గ్రామాల వద్ద పెద్దఎత్తున గుమికూడి ఆమెకి అభినందనలు తెలిపారు. మంత్రి సవితమ్మ అందరికీ అభివాదం చేస్తూ సోమందే పల్లి మండలం మీదుగా పెనుకొండకు చేరుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో మండల కన్వీనర్ సోమశేఖర్, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, చంద్ర, మనోహర్, బాలకృష్ణచౌదరి, వేణు రాయల్, జయరాం, నరేంద్ర, సర్పంచి నరసింహమూర్తి, విజయశేఖర్, లక్ష్మీనరసింహప్ప, వెంకటరమణ యాదవ్, నరసింహులు, గంగాధర్, తదితరులు ఉన్నారు.



రొద్దం : మంత్రికి స్వాగతం పలికేందుకు వేచి ఉన్న నాయకులు

మాజీ ఎమ్మెల్యే వెంకటరెడ్డి కన్నుమూత

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలోని మలకవేముల గ్రామానికి చెందిన నల్లపల్లి వెంకటరెడ్డి 1985 నుంచి 1989 వరకు నల్లమాడ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన అనారోగ్యం కారణంగా అనంతపురం నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు సోమవారం స్వగ్రామం మలకవేముల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



వెంకటరెడ్డి(ఫైల్‌ఫోటో)

'పల్లె'తో పాటు ప్రముఖుల సంతాపం

పుట్టపర్తి అర్బన్ : నల్లమాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నాయకుడు ఎన్.వెంకటరెడ్డి(87) ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ముదిగుబ్బ మండలంలోని మలకవేముల గ్రామానికి చెందిన వెంకటరెడ్డి 1985లో ఎన్టీ రామారావు నేతృత్వంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అప్పట్లో ఉన్న నల్లమాడ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ఆయనకు భార్య ఇందిరమ్మ, కుమారుడు మధుకర్‌రెడ్డి, కుమార్తెలు లికిత, అఖిల ఉన్నారు. వెంకటరెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంతాపం తెలిపారు. మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ వెంకటరెడ్డి అప్పట్లో నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, తనకు కూడా ఎన్నో సలహాలు సూచనలు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. విజయవాడ నుంచి పల్లె ఆ కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

ఎన్నికల విధుల్లో పోలీస్ పిఆర్‌ఓ పనితీరు భేష్ : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఎన్నికల సమాచారాన్ని ఎప్పటి కప్పుడు మీడియా ద్వారా ప్రజలకు అందించడంలో చురుకైన పాత్ర పోషించిన పోలీస్ పిఆర్ఓ వెంకటేష్ పనితీరు భేష్ అని ఆదివారం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తన కార్యాలయంలో ప్రశంసించారు.



ఎస్పీ మాధవరెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పిఆర్ఓ వెంకటేష్

ఎన్నికల నిబంధనల మేరకు ప్రజలు, పోలీసులు, మీడియాకు మధ్య వారధిగా ఉంటూ చురుకైన పాత్ర పోషించారని, పిఆర్ఓ పనితీరు బాగుందని ఎస్పీ ప్రశంసించారు. మీడియా, పోలీసుల మధ్య వారధిగా ఉంటూ పోలీస్ శాఖ తరఫున ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. 2024 ఎన్నికల సందర్భంగా పోలీసు కార్యాలయ సమాచారం ఎప్పటికప్పుడు మీడియా మిత్రులకు అందజేస్తూ సమర్థవంతంగా సేవలందించి పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చారని పేర్కొన్నారు. పిఆర్ఓ వెంకటేష్ కృషికి ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా మెమొంటో, ప్రశంసా పత్రం అందజేశారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎస్పీ ఆకాంక్షించారు.

పేదల సేవే లయన్స్‌క్లబ్ లక్ష్యం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పేదలకు సేవలందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని క్లబ్ అధ్యక్షులు గుడూరు మోహన్‌దాసు పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాచర్ల హనుమంతు జ్ఞాపకార్థం కుమారుడు కాచర్ల నాగరాజు నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి 85 మంది హాజరు కాగా ఇందులో 50 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. మోహన్ దాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేదల కోసం ప్రతి నెల ఉచితంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. శిబిరంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు మెడికల్ కల్యాయప్ప, సురేష్, గోసే రాధాకృష్ణ, ఉట్టి శివప్రసాద్, ముక్కాపురం కృష్ణ, పీడీలు రమేష్‌బాబు, నాగేంద్ర పాల్గొన్నారు.



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

7న 'మాదిగల ఆత్మగౌరవ కవాతు'

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

జులై 7వ తేదీ వరంగల్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే 'మాదిగల ఆత్మగౌరవ కవాతు'ను విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. 'చలో వరంగల్' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా ఆయన ఆదివారం ధర్మవరం చేరుకున్నారు. బండారు శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల జీవితాల్లో మార్పు వస్తుందని, విద్య, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎస్సీ వర్గీకరణపై త్వరలో సుప్రీం కోర్టులో అంతిమ తీర్పు రాబోతోందని, తద్వారా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేశగాళ్ల శ్రీనివాసులు, ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాకే మధుసూదన్, నాయకులు కొండప్ప, కొడవండ్ల నారాయణస్వామి, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, శేషు, తదితరులు పాల్గొన్నారు.

'చలో వరంగల్' జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మడకశిర

ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న 'చలో వరంగల్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సామ్రాట్ కెబి.మధు పిలుపునిచ్చారు. మధు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతనంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు ఎంపిక చేశామన్నారు. అలాగే చలో వరంగల్‌కు మద్దతుగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి రొళ్ల, అగళి వరకూ మాదిగల ఆత్మ గౌరవ కవాతు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సామ్రాట్ మధు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. మధు మాట్లాడుతూ జులై 7వ తేదీ వరంగల్‌లో మాదిగల ఆత్మగౌరవ కవాతు నిర్వహిస్తున్నారని, అందులో మాదిగల పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే 'హలో మాదిగ..చలో వరంగల్' విజయవంతం చేసేందుకు జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్ఆర్.నరసింహులు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీలో రంగనపల్లి రాయుడు, లక్ష్మీనరసప్ప, నిస్సార్అహమ్మద్, గోవిందప్ప, చందకచర్ల గంగాధర్, మంజునాథ్, ఉగ్రప్ప, మనూరు చౌడప్ప, గోవిందప్ప, గంగాధరప్ప, రఘు, శేఖర్, మహేష్, రఘు, గొల్లపల్లి అశ్వత్థప్ప, ముత్యాలు, హెచ్.పాళ్యం గంగాధర్, ఎల్లోటి తిప్పన్న, నవీన్, కిరణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మడకశిరలో విద్యుత్ సమస్యలపై మంత్రికి ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఇటీవల పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై నివేదిక తయారు చేయించారు. ఆయా సమస్యలను ఆదివారం మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, వ్యవసాయ సర్వీసుల కోసం రైతులు డబ్బులు చెల్లించి కొన్నేళ్లుగా నిరీక్షిస్తున్నారని, తక్షణమే 412 ట్రాన్స్‌ఫార్మర్లు, 1000 వ్యవసాయ సర్వీసులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఆమిదాల గొంది, గుండుమల, గుడిబండ, హిరేతుర్పి, రంగనపల్లి, ఎం.రాయపురం, చిట్నడుగు గ్రామాల్లో 33/11 కెవి సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. రొళ్ల, అగళి మండలాల పరిధిలో లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని, రెండు మండలాలకు మధ్యలో 132 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని విన్నవించారు. స్పందించిన మంత్రి అతి త్వరలో ఆయా సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



విద్యుత్ శాఖ మంత్రితో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

ఉచిత పారా మెడికల్ కోర్సులకు అడ్మిషన్లు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి మెడికల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పాసైన పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు డాక్టర్ బొగ్గ సురేష్ తెలిపారు. తొలుత 40 మంది విద్యార్థులకు ఫీజు లేకుండా సీట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 2024-25 బ్యాచ్‌కు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని, తెల్లరేషన్ కార్డు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తుందని తెలిపారు. రెండేళ్ల కోర్సుకు సంబంధించి ఆప్తోమెట్రీ, ఆప్తాలమిక్ టెక్నీషియన్, డిఎంఎల్‌టి పారా మెడికల్ కోర్సులు, దూర ప్రాంత విద్యార్థులకు తక్కువ మెస్ బిల్, కాలేజ్ మేనేజ్మెంట్ హాస్టల్ వసతి కల్పించినట్లు తెలిపారు. అడ్మిషన్ కోసం సత్యమ్మ గుడి వద్ద ఉన్న అల్ట్రా విజన్ ఐ ఆసుపత్రిలో, 63024 04132లో సంప్రదించాలన్నారు.



డాక్టర్ బొగ్గ సురేష్

ప్రమాదం నుంచి కాపాడిన108 సిబ్బంది

ప్రజాశక్తి-హిందూపురం

ఎక్కడైనా ఎలాంటి ప్రమాదం జరిగిన 108 కాల్ చేసి సమాచారం ఇస్తే సిబ్బంది పేషెంట్లను ఆసుపత్రికి తరలిస్తుంటారు..ఆదివారం పరిగి మండలం సేవా మందిరం సమీపాన ఓ ప్రైవేట్ కళాశాల సమీపంలో రోడ్డు పక్కన ఒక వ్యక్తి పడిపోయి ఉన్నాడు. ఎవరో 108కు సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడికి వెళ్లి పడిపోయిన వ్యక్తిని హిందూపురం జిల్లా అసుపత్రికి తీసుకు వచ్చారు. ఎవరు లేక పోవడంతో పడిపోయిన వ్యక్తి గురించి ఆరా తీశారు. అతని పేరు నారాయణస్వామి అని, లేపాక్షి నివాసి అని తెలుసుకున్నారు. వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. రోడ్డు పక్కన పడిపోయిన నారాయణ స్వామిని అసుపత్రికి తీసుకు రావడంతో పాటు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, వారిని తీసుకోచ్చిన 108 సిబ్బంది సజ్జ రాయప్ప, అహ్మద్ భాషాను పలువురు అభినందించారు.



అక్రమంగా నిర్మించిన వైసిపి కార్యాలయం ముందు టిడిపి నాయకులు

వైసిపి కార్యాలయ అక్రమ కట్టడంపై నిగ్గు తేల్చండి

పుట్టపర్తి క్రైమ్ : శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని విమానాశ్రయం ఎదురుగా అనుమతులు లేకుండా చేపట్టిన వైసిపి కార్యాలయ అక్రమ కట్టడాలపై నిగ్గు తేల్చాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు ఎయిర్‌పోర్ట్‌కు అతి సమీపంలో నిర్మించిన వైసిపి కార్యాలయాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ పేదలకు సెంటు స్థలం ఇవ్వడానికి మనసు ఒప్పని జగన్ వైసిపి కార్యాలయాలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో కోట్ల రూపాయల విలువైన భూములోల రాజకోటలను తలపించేలా భవంతులు నిర్మించారన్నారు. పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్ ఎదురుగా స్థలాన్ని ఆక్రమించి రాజమహల్ నిర్మించారన్నారు. ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని తెలిసిందన్నారు. ప్రభుత్వం ఈ అక్రమ కట్టడాలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అబ్దుల్, బేకరీ నాయుడు, చెన్నప్ప, అంజి పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చివేత

బుక్కపట్నం : బుక్కపట్నం-ముదిగుబ్బ ప్రధాన రహదారి గుంతలమయమై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో ఆదివారం స్థానిక టిడిపి నాయకులు జెసిబి సాయంతో గుంతలను మట్టితో పూడ్చివేశారు. నాయకులు మాట్లాడుతూ రహదారి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సామకోటి ఈశ్వరయ్య, జంగం వెంకట్రాముడు, దాసరి శ్రీనివాసులు, సామకోటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి బ్రహ్మరథోత్సవం

హిందూపురం : పట్టణ పరిధిలోని ముదిరెడ్డిపల్లిలో గల శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి బ్రహ్మరథోత్సవాలు జూలై 15 నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పల్లా లక్ష్మీ కుమార్, ధర్మకర్త చింతా గోపాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు వారు బ్రహ్మరథోత్సవ కరపత్రాలను ఆలయంలో ఆదివారం విడుదల చేశారు. 5 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు గోపాల్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, భాస్కర్, భార్గవ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

హిందూపురం : భగీరథుడి జయంతిని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో నగర్ సర్కిల్‌లో ఉన్నా భగీరథ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దీనికన్న ముందు భగీరథ జయంతి ఉత్సవాలు ఉప్పర సంఘం ఆధ్వర్యంలో బైపాస్ రోడ్ భగీరథ సర్కిల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, నాగరాజు, లింగా రెడ్డి, సగర సంఘం నాయకులు కదిరప్ప, వెంకట రమణ, రామప్ప, మహేష్, ఛాలెంజ్ రాముడు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

'గుండుమల' దంపతులకు సన్మానం

మడకశిర : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విజయం కోసం విశేష కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దంపతులను ఆదివారం మండలంలోని గుర్రప్పకొండ గ్రామంలో సీనియర్ నాయకులు డి.రంగప్ప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డి.రంగప్ప మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి విజయం కోసం గుండుమల తిప్పేస్వామి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గుండుమల అడుగుజాడల్లో నడుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డి.పాండురంగప్ప, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి బెంగళూరు ఫోరం నాయకుల సంబరాలు

రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో బెంగళూరు ఫోరం నాయకులు సురేష్, శ్రీధర్, శీనప్ప, జగన్నాథ్ ఆధ్వర్యంలో ఆదివారం కర్నాటకలోని దావణగెరి సమీపంలోని భూతప్ప ఆలయంలో ఆదివారం 25 పొట్టేళ్లను స్వామి వారికి బలి ఇచ్చి మొక్కు తీర్చుకున్నారు. అలాగే గ్రామస్తుల కోరిక మేరకు సిర తాలూకా పుర్లహళ్లిలో వెలసిన భూతప్పస్వామి ప్రత్యేకపూజల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నాయకులు పాల్గొన్నారు.

జనసేన ఇన్‌ఛార్జి భైరవప్రసాద్‌కు సన్మానం

కదిరి టౌన్ : రాష్ట్రంలో ఎన్డీఎ కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని జనసేనపార్టీ కార్యాలయంలో గాండ్ల పెంట మండల కన్వీనర్ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. జన సైనికులు మాట్లడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసిపికి ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడారన్నారు. కదిరిలో కందికుంట వెంకట ప్రసాద్ గెలుపు కోసం భైరవప్రసాద్ విశేష కృషి చేశారని తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని తెలుపగా ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని భైరవప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పసుపులేటి సురేష్, రాహుల్, అనిల్, రఘు, వెంకటరమణ, ప్రతాప్, వంశీ పాల్గొన్నారు.



భైరవ ప్రసాద్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు

కార్యకర్త మృతికి టిడిపి నాయకుల నివాళి

గాండ్లపెంట : మండల కేంద్రమైన గాండ్లపెంటకు చెందిన టిడిపి కార్యకర్త మేకల నారాయణ పది రోజుల క్రితం ఫ్లెక్సీ కడుతుండగా విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆయన పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన తర్వాత ఇంటికి వచ్చాడు. అయితే ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే టిడిపి మండల కన్వీనర్ సి.కొండయ్య, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ఎ.వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచి ప్రసాద్, ఆనంద్, తదితరులు నారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నారాయణ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి

ధర్మవరం టౌన్ : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సహాయ, సహకారాలతో వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆ వార్డు ఇన్‌ఛార్జి అడ్డా మహేశ్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో సత్యకుమార్ గెలుపు కోసం తెలుగు యువత నాయకులు విశేష కృషి చేశారని తెలిపారు. మహేష్‌ను ఆదివారం వార్డులోని తెలుగు యువత నాయకులు శ్రావణ్, ఇంద్రశేఖర్, గిరి, రాబాబాబు, జాబేర్, కౌశిత్, బాషా, వెంకీ పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.



మహేష్‌ను సన్మానిస్తున్న తెలుగుయువత నాయకులు

శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దామని బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్ పిలుపునిచ్చారు. ముఖర్జీ వర్థంతి వేడుకలను ఆదివారం పట్టణంలోని అన్ని వార్డుల్లో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధా నులు, రెండు జెండాలు ఉండకూడదని ముఖర్జీ జాతీయవాద భావంతో పోరాటం సాగించారన్నారు. కాశ్మీర్ కోసం 370 ఆర్టికల్ రద్దు చేయాలని నినదించారన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, జింకా చంద్రశేఖర్, చేనేత సెల్ విభాగం రాష్ట్ర సభ్యులు గుండా పుల్లయ్య, అసెంబ్లీ కన్వీన్ గోపాల్‌రెడ్డి, నాయకులు నబీరసూల్, కార్తీక్, నరసింహులు, మిర్యాల అంజి, మహాలక్ష్మి, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

పట్టణంలోని బిజెపి కార్యాలయంతో పాటు 40 వార్డుల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్‌ఛార్జుల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, వక్తగా వేణుగోపాల్ హాజరై ముఖర్జీ సేవలను కొనియాడారు. 370 ఆర్టికల్ రద్దుపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తలపెట్టిన ముఖర్జీ 1953 మే 11వ తేదీ కాశ్మీర్‌లో ప్రవేశించగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధించడంతో పాటు ఆయన మృతికి కారణమైందని తెలిపారు. తుది శ్వాస విడిచేంత వరకూ దేశ హితం కోసం పరితపించిన మహనీయుడు ముఖర్జీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, జింకా చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, చేనేత సెల్ రాష్ట్ర సభ్యుడు గుండా పుల్లయ్య, శంకర, పుట్లూరు నరసింహులు, కార్తీక్, భక్తవత్సలం, నాగభూషణ, గట్టు నాగరాజు, గంజి నాగరాజు, చింత మంజునాథ్, మల్లికార్జున, మిరియాల అంజి, మహాలక్ష్మి, రాధమ్మ పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక బస్ షెల్టర్ సమీపంలో ఎంపిపి ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశం, పేదల కోసం పాటుపడిన వ్యక్తిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సోమల ప్రకాష్, కుళ్లాయప్ప, ఈడిగ ప్రసాద్, ఆటో రవి, టిడిపి నాయకులు భీమ్‌రాజ్, రాజు, నాగలగుబ్బ సూర్యనారాయణ రాజు, జెన్నె గోవిందునాయుడు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

బత్తలపల్లి : జాతి నిర్మాణం, భావితరాల కోసం బలిదానం చేసిన వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కావేటి మల్లికార్జున, కోటి సూర్యప్రకాష్ బాబు నియాడారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా బత్తలపల్లిలో బిజెపి నాయకులు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మాజీ కన్వీనర్ కావేటి మల్లికార్జున, కోటి సూర్యప్రకాష్‌బాబు తన నివాసంలో ముఖర్జీ చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, ఉప సర్పంచి కోటి గోపీనాథ్, నాయకులు సాకే గోపాల్, కప్పుల సుదర్శన్, బిల్లే సురేష్, తాడిమర్రి మండల కన్వీనర్ పోతలయ్య. నిడిగిల్లు రామాంజనేయులు, డి.శేషకుమార్, వెంకటేష్, మనోజ్, దళిత మోర్చా నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.